Visit us @ http://epaper.suryaa.com



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

శుక్రవారం, 13 సెప్టెంబర్ 2024
పేజీలు: 05

## 108 లో ప్రసవం.

భీమ్‌గల్, సెప్టెంబర్ 12 ,సూర్య మేజర్ న్యూస్



భీమ్‌గల్ మండలం బాబాపూర్ గ్రామానికి చెందిన దివ్య అనే మహిళ గురువారం 108 లో సుఖ ప్రసవం అయ్యింది. పురిటి నొప్పులు అధికం కావడంతో 108 అంబులెన్స్ కాల్ చేశారు. 108 వాహనం ఇంటి వద్దకు చేరుకొని అప్పటికే నొప్పులు అధికం కావడంతో ఈఎంటీ త్రిషాల, పైలెట్ తిరుపతి మహిళకు సాధారణ కాన్పు జరుపగా పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. ప్రాథమిక చికిత్స అనంతరం ఇద్దరిని భీమ్‌గల్ ప్రభుత్వ ఆసుపత్రికి చేర్పించారు. 108 సిబ్బందిని కుటుంబ సభ్యులు మరియు వైద్య సిబ్బందిని అభినందించారు.

## ఎస్సైని సన్మానించిన గణేష్ మండలి నిర్వాకులు

రెంజల్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 12



మండలంలోని కూనేపల్లి శ్రీ శివ గణేష్ మండలి ఆధ్వర్యంలో రెంజల్ ఎస్ఐ సాయన్నకు ఘనంగా సన్మానం చేపట్టారు. గురువారం శివ గణేష్ మండలి ఆధ్వర్యంలో గణేష్ నవ రాత్రులలో భాగంగా గణేష్ పూజ కార్యక్రమాన్ని, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా ఎస్సై చేతుల మీదుగా పూజ కార్యక్రమాలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. గణేష్ నిమజ్జన సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతవంతమైన వాతావరణంలో నిమజ్జనాన్ని జరుపుకోవాలని ఎస్సై మండపాల నిర్వాహకులకు సూచించారు. అనంతరం ఎస్ఐ కి పూలమాల, శాలవతో మండపాల నిర్వాకులు సన్మానం చేప ట్టారు. ఈ కార్యక్రమంలో మండపనిర్వాకులు దేవిదాస్, గణేష్, వినోద్, సురేష్, శ్రీకాంత్, సాయి కుమార్, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

- వీధి కుక్కలను అదుపు చేయాలి.
  బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుంది.
- బోధన్ - అరుణాచలం ప్రత్యేక బస్సు ప్రారంభం.
- వరద బాధితులకు సహాయం అందించాలి. బిజెపి ఎమ్మెల్యేలు.

(వివరాలు లోపలి పేజీలో....)

## భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు భవనాలను వెంటనే మరమ్మత్తులు చేపించాలి.

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి బ్యూరో, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 12



ఇటీవల జిల్లాలో కురిసిన భారీ వర్షాల వలన దెబ్బతిన్న రోడ్లు, కాలువలు, భవనాలు, చెరువులు, కుంటలు, తాగునీటి వసతుల తాత్కాలిక మరమ్మత్తులకు అవసర మైన నిధుల కొరకు ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. గురువారం రోజు జిల్లా కార్యాలయ భవన సముదాయ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ., జిల్లాలో కురిసిన వర్షాల వలన వివిధ రహదారులు, కాలువలు, కల్వర్టులు, తరగతి గదులు, తదితర దెబ్బతిన్న వాటిని తాత్కాలిక మరమ్మత్తులకు అవసరమైన నిధుల కొరకు ప్రతిపాదనలు స్టేట్ డిజాస్టర్ రిలీఫ్ ఫండ్నకు లోబడి ప్రతిపాదనలు సిద్ధం చేసి వెంటనే సమర్పించాలని తెలిపారు. మున్సిపల్ పంచాయతీ రోడ్ల భవనాల శాఖలకు చెందిన రోడ్లు, కాలువలు, కల్వర్టులు దెబ్బతిన్నాయని వాటిని తాత్కాలికంగా మరమ్మత్తులకు ఎస్టిమేట్ సిద్ధం చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి మున్సిపల్ కమిషనర్లు సుజాత, శ్రీహరి, డిఇఓ రాజు, ఆర్ అండ్ బి ఈ రవిశంకర్, పంచాయతీ రాజ్ ఈ ఈ భావన్న, నీటిపారుదల శాఖ ఈఈ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు.

### ఆర్మూర్ సీఐ రవికుమార్.





ఆర్మూర్ ప్రతినిధి, సెప్టెంబర్ 12, సూర్య మేజర్ న్యూస్

తల్లిదండ్రులను పెద్దల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఆర్మూర్ సీఐ రవికుమార్ అన్నారు. ఆర్మూర్ మండలంలోని కోమన్‌పల్లి గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వయోవృద్ధులు ఆత్మవిశ్వాసం మనోధైర్యం కలిగి ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు పెద్దల పట్ల ప్రతి ఒక్కరు గౌరవం కలిగి ఉండాలన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కవిత మాట్లాడుతూ., గ్రామీణ ప్రాంతాల్లో విద్య పట్ల అవగాహన లేక తమ పిల్లలను కార్పొరేట్ పాఠశాలలకు పంపి తప్పు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉంటారని చెప్పారు. సాధ్యమైనంత వరకు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఆమె కోరారు. సీనియర్ సిటిజన్స్ కోమన్ పల్లి శాఖ అధ్యక్షుడు బండి సాయన్న మాట్లాడుతూ గత కొంతకాలంగా అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. భయం వృద్ధులు కలిసి సహవాస భోజనం చేయడం, గత అనుభవాలను చర్చించుకోవడం, తల్లిదండ్రులను వేధించే పిల్లలను పిలిచి వారికి నచ్చుజెప్పి సమస్య పరిష్కరించడం వంటి కార్యక్రమాలు చేస్తున్నట్లు చెప్పారు. సీనియర్ సిటిజన్స్ అసోసి యేషన్ శాఖలను గ్రామీణ ప్రాంతాల్లో విస్తరింప జేయాలని సీనియర్ సిటిజన్స్ జాతీయ స్థాయి సంయుక్త కార్యదర్శి భూమన్న సూచించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కవితను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షుడు నల్ల రాజారెడ్డి రాజన్న జక్కా లింగారెడ్డి నారాయణ వర్మ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కుక్క కాటు వల్ల వ్యక్తికి గాయాలు.

ఎడపల్లి , సెప్టెంబర్ 12, సూర్య మేజర్ న్యూస్ : ఎడపల్లి మండలము లోని ఏఆర్పి క్యాంప్ గ్రామానికి చెందిన నర్సింలు అవసర నిమిత్తం బైక్ పై తన స్నేహితులతో కలిసి నిజామాబాద్ కి వెళ్లి తిరిగి వస్తుండగా గురువారం బాపు నగర్ గ్రామం వద్ద రోడ్డుపై ఉన్న కుక్క నరసింహులకు ఎడమ కాలికి కరవడంతో గాయమయి రక్తస్రావం అయింది.ఎడపల్లి పిహెచ్సిలో టీకా వేయించుకున్నాడు ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ కుక్కలు బెడద ఎక్కువైందని,దీనిని అరికట్టాల్సిన ఆయా, గ్రామాల సెక్రటరీలకు బాధ్యత ఉండాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు.

## ఐఎఫ్‌టియూ- ఏఐఎఫ్‌టియు ల ఆధ్వర్యంలో సంతకాల సేకరణ.

ఎడపల్లి, సెప్టెంబర్ 12, సూర్య మేజర్ న్యూస్



ఎడపల్లి మండలము లోని జాన్కంపేట్ గ్రామంలో అంబేద్కర్ చౌరస్తా లో ఐఎఫ్‌టియు- ఏఐఎఫ్‌టియు ల ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టీ యూ రాష్ట్ర నాయకులు బి. మల్లేష్, ఏఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు ఎంబ లింగం మాట్లాడుతూ., భవన మరియు ఇతర నిర్మాణ రంగాలలో పనిచేస్తున్న కూలీలు, ప్రభుత్వం జారీ చేస్తున్న లేబర్ కార్డులను పొందిన వారు, వాటిని రెన్యువల్ చేసుకుంటున్న వారికి కేంద్ర ప్రభుత్వం లేబర్ కార్యాలయం సంక్షేమ బోర్డు ద్వారా ప్రమాద వశాత్తు మరణిస్తే ఆరు లక్షల రూపాయలు, సాధారణంగా మరణిస్తే లక్ష 30 వేల రూపాయలు ఇస్తున్నది. అయితే నేడు కేంద్రంలో మోడీ నాయకత్వంలో గల బీజేపీ నాయకత్వం కొనసాగుతున్న విధానానికి స్వస్తి పలికి, ఓపెన్ టెండర్ల ద్వారా ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పి ప్రభుత్వం తన బాధ్యతనుండి తప్పు పోవడానికి ఇన్సూరెన్స్ కంపెనీలకు లాభాలను కట్ట బెట్టడానికి బావణ నిర్మాణ కార్మికులకు నష్టాలను చేయుట చేస్తున్నదని బి.మల్లేష్ మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా కోశాధికారి కె. రవి, పి ఓ డబ్ల్యు బోధన్ పట్టణ అధ్యక్షురాలు బి. నాగమణి, బోధన్ పట్టణ నాయకురాలు యం. శాంతాబాయి, బుచ్చిరెడ్డి, రజాక్, విట్టల్, రహీం, కే. రాములు తదితరులు పాల్గొన్నారు.

# దళిత రైతుల ఆక్రందన...

## సంవత్సరాలు గడుస్తున్నా నష్టపరిహారం రాలె..

సదాశివనగర్

సెప్టెంబర్ 12, సూర్య మేజర్ న్యూస్



కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన దళిత రైతులకు చెందిన 14 ఎకరాల ఐదుగుంటల భూమి లో కాళేశ్వరం నీళ్ల కాలువలు తవ్వి కొన్ని యేండ్లు గడుస్తున్నా ఇంతవరకు నష్టపరిహారం ఇవ్వలేదని దళిత పేద రైతులు వాపోయారు. వారికి అనునిత్యం అందుబాటులో ఉండి ఆదుకునే మాజీ జెడ్పిటిసి రాజేశ్వరరావు ను సంప్రదించగా వారితో కలిసి ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మల్లేశంకు సమస్యను విన్నవించారు. ఆర్డీఓ కార్యాలయానికి వెళ్తే ఇరిగేషన్ కార్యాలయానికి వెళ్ళమని చెప్తున్నారని ఈ పేదలైన రైతులకు నష్ట పరిహారం ఎప్పుడు వస్తుందో వివరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి ఉత్తరం వ్రాసి పంపామని నిధులు వస్తే ఇస్తామన్నారు. అయితే ఇప్పటికే రెవిన్యూ అధికారులు పి.ఎన్. ఆర్ చేయలేదని డబ్బులు వస్తే ఎలా ఇస్తారని మాజీ జెడ్పిటిసి ప్రశ్నించారు. అయితే మీరు రెవిన్యూ అధికారులనే కలవాలని ఈ ఈ సూచించారు. వెంటనే బాధితులతో కలిసి కామారెడ్డి ఆర్డీఓ రంగనాథరావును కలిశారు. ఆయన ఇప్పటికీ డబ్బుల విషయం లో మంత్రి దృష్టికి తీసుకెళ్లామని జిల్లా కలెక్టర్కు పూర్తి నివేదిక అందజేయడం జరిగిందన్నారు. మా తరఫున ఏ సహకారమైన అందిస్తామని త్వరలోనే పిఎన్ఆర్ కూడా చేస్తామన్నారు.

## జిల్లాలోని యువత, మహిళల నైపుణ్యాభివృద్ధికి కృషి చేస్తాం.

### డిఆర్‌డిఏ పిడి సురేందర్

కామారెడ్డి, సెప్టెంబర్ 12, కామారెడ్డి



కామారెడ్డి జిల్లాలోని యువత, విద్యార్థుల, మహిళల నైపుణ్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని డిఆర్డిఏ పిడి సురేందర్ అన్నారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా తెలంగాణ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు డాక్టర్ భట్టు విఠల్ ముదిరాజ్ పి.డి. సురేందర్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ., జిల్లాలో యువత, మహిళలు అధిక సంఖ్యలో విద్య, స్వయం ఉపాధి అవకాశాలు లేక అల్లాడుతున్నారని దీనివల్ల నిరుద్యోగం పెరుగుతుందనీ తెలిపారు. ఇందుకు కారణం జిల్లాలో చిన్న, మధ్యతరహా, భారీ పరిశ్రమలు లేకపోవడంతో పాటు మల్టీమీడియా, వెబ్ ఆధారిత కోర్సులలో ప్రవేశానికి జిల్లా కేంద్రంలో శిక్షణ సెంటర్లు లేక విద్యార్థులు, యువత, మహిళలు అధిక సంఖ్యలో నిరుద్యోగులు గా మారుతున్నారని వివరించారు. మహిళా సంఘాల ద్వారా వేల కోట్ల రూపాయలు బ్యాంక్ లింకేజీతో ఇస్తున్నా వ్యాపార, వాణిజ్య రంగాలలో ఉపాది, ఉద్యోగ అవకాశాలు జిల్లా వ్యాప్తంగా లభించచడం లేదని దేనివలన అనుకున్నంత మార్పులు రావడం లేదని అన్నారు. అస్థిరమైన ఆలోచన నుండి యువతలోని నైపుణ్యాలను వెలికి తీయడానికి కృషి చేయాలని డాక్టర్ భట్టు విఠల్ ముదిరాజ్ కోరారు. డిఆర్ డిఏ పిడి సురేందర్ మాట్లాడుతూ., జిల్లాలోని యువత, మహిళలతో సమన్వయం చేసుకుంటూ నేటి ఆధునిక సాంకేతికతను వినియోగించుకొని నైపుణ్యాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. నిరంతరం ఉద్యోగ మేళాలు నిర్వహిస్తూ వివిధ రకాలైన కంపెనీలతో ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే విధంగా ప్రణాళికలు రూపొందిస్తమన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సాయి కుమార్ ముదిరాజ్, బాలయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రెండవ వార్డ్ లో నిలిపిన గణేష్ మండలి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన డి.ఎస్.పి శ్రీనివాసులు

ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 12, సూర్య మేజర్ న్యూస్



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రం లోని రెండవ వార్డ్ లోని బిసి కాలనీ గణేష్ మండలి వద్ద గురువారం జరిగిన అన్నప్రసాద కార్యక్రమం లో డిఎస్పి శ్రీనివాసులు, సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్, సబ్ ఇన్స్పెక్టర్, బొజ్జ మహేష్ పాల్గొని వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అన్న ప్రసాద వితరణ కార్య క్రమం లో పాల్గొన్నారు ఈసందర్భంగా పోలీసు అధికారులను గణేష్ మండలి తరపున సన్మానించారు. ఈ కార్యక్రమం లో గణేష్ మండలి అధ్యక్షులు కొండాపూర్ వెంకటేశం, సెక్రటరీ వినోద్ కుమార్, కోశాధికారి చిరంజీవి, 2వ వార్డు కౌన్సిలర్ మంచిర్యాల మహేశ్వరి విద్యాసాగర్, అడ్వకేట్ గోపాల్ రావు, గంగారామ్ సార్, కృష్ణమూర్తి సార్, కృష్ణారెడ్డి, ఆదిమూలం సతీష్ గుప్తా, మోహన్ గౌడ్, రవి గౌడ్, మనోజ్, నారాయణ సెట్, డాక్టర్ సాయిలు, మరియు కాలని వాసులు పాల్గొన్నారు.

## బోధన్ - అరుణాచలం ప్రత్యేక బస్సు ప్రారంభం.

బోధన్, సెప్టెంబర్ 12, సూర్య మేజర్ న్యూస్



బోధన్ ఆర్టీసీ తమిళనాడు రాష్ట్రంలోని పుణ్యక్షేత్రంమైన అరుణాచలం కు బస్ సర్వీస్ ప్రారంభించారు. పౌర్ణమి పర్వదినాలలో అరుణాచల గిరి ప్రదక్షిణ అత్యంత ప్రాముఖ్యత కలిగి ఉంది. భక్తుల అధిక సంఖ్యలో పౌర్ణమి రోజున అరుణాచలం వెళుతుంటారు. వారి ప్రయాణాన్ని దృష్టిలో ఉంచుకొని బోధన్ ఆర్టీసీ బస్ సర్వీసును ప్రారంభం కానుంది. ఈనెల 16వ తేదీన మధ్యాహ్నం అరుణాచలం బయలుదేరుతుంది. అందుబాటులోని పుణ్యక్షేత్రాలు కాణిపాకం వరసిద్ధి వినాయక టెంపుల్, వేలూరు గోల్డెన్ టెంపుల్ దర్శనం చేసుకొని ఆవకాశం ఉంది. 17వ తేదీ పౌర్ణమి గిరి ప్రదక్షణ చేరుకోనున్న అనంతరం బస్సు తిరిగి బోధన్ బయలుదేరుతుంది. ఇందుకోసం 4400/- టికెట్ ధర నిర్ణయించినట్టు బోధన్ డిపో మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు.

## రాష్ట్ర స్థాయి చాంపియన్ షిప్ కు ఎంపికైన జడ్పిహెచ్ఎస్ పాల్వంచ విద్యార్థులు

మాచారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 12




ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కోకో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల తొమ్మిదవ తేదీ జడ్.పి.హెచ్.ఎస్ పాల్వంచలో నిర్వహించబడ్డ పోటీలలో అత్యంత ప్రతిభను కనబరచుట ద్వారా గెరుగంటి ప్రణీత తండ్రి ఆంజనేయులు ఎనిమిదవ తరగతి మరియు మధు గళ్ళ వినోద్ తండ్రి సాయిలు 8వ తరగతి 13, 14, 15 తేదీలలో జరిగే రాష్ట్రస్థాయి కోకో పోటీలకు ఎంపికైనారు. హైదరాబాదులోని మౌలాలిలో జరుగు ఈ పోటీలలో ఉమ్మడి నిజామాబాద్ నుండి ప్రాతినిథ్యం వహించనున్నారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను పిజిహెచ్ఎం పి గోవర్ధన్ రెడ్డి, పి.డి.శ్రీ అతిథి ఉల్లా గ్రామ పెద్దలు వీడిసి అభినందించడం జరిగింది.

# వరద బాధితులకు సహాయం అందించాలి.

## బిజెపి ఎమ్మెల్యేలు..

ఆర్మూర్ ప్రతినిధి, సెప్టెంబర్ 12, సూర్య మేజర్ న్యూస్.



రాష్ట్ర ప్రభుత్వం వరద బాధితులకు వెంటనే సహాయం అందించాలని బిజెపి ఎంపీ ఎమ్మెల్యేలు కోరారు. గురువారం అసెంబ్లీ లోని బిజెపి శాసనసభ పక్ష కార్యాలయంలో ఫ్లోర్ లీడర్ మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహిం చారు. వరదల కారణంగా నష్టపోయిన బాధితులకు తక్షణ సహాయం అందిం చాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పార్టీ విధి విధానాలు అలాగే రాష్ట్ర ప్రభుత్వంపై అనుసరించాల్సిన వ్యవహార విషయాలపై చర్చించారు. ఈ సమా వేశంలో నిజామాబాద్ జిల్లా ఎంపీ ధర్మపురి అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సార్వజనిక్ గణేష్ మండపం వద్ద అన్నదానం

రెంజల్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 12



గణపతి నవరాత్రుల పర్వదినాన్ని పురస్కరించుకొని రెంజల్ మండలంలోని తాడిబిలోలి లోని సార్వజనిక్ గణేష్ మండలి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని హనుమాన్ ఆలయం వద్ద ఏర్పాటుచేసిన సార్వజనిక్ గణేష్ విగ్రహని దాత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఇవ్వడం జరిగిందని, సార్వజనిక్ కమిటీ నిర్వాహకులు తొమ్మిది రోజులపాటు పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ఐదవ రోజున అన్న మహాప్రసాధన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గణేష్ సర్వజనిక్ మండలి సుధాకర్, గంగారాం, శ్రీనివాస్, చరణ్, అబ్బయ్య, సాయ రెడ్డి, జగన్, గ్రామస్తులు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

# ప్రతిరోజు రాత్రి టిప్పర్ల ద్వారా ఇసుక తరలింపు

## చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ కు పిర్యాదు.

బోధన్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 12



నిజామాబాద్ జిల్లా సాలూర మండలం హున్స గ్రామం మందర్న, నుంచి ప్రతి రోజు రాత్రిపూట కొంతమంది బడా బాబులు ఇసుకను టిప్పర్ల ద్వారా సుమారు 10 నుంచి 12 వరకు టిప్పర్ల ద్వారా ప్రతిరోజు రాత్రిపూట బోధన్ తో పాటు నిజామాబాద్ కు తరలిస్తున్నారని, స్థానికులు మార్నింగ్ పూట వాకింగ్కు వెళ్లడానికి భయపడుతున్నారని బోధన్ కు చెందిన సల్మాన్ అనే వ్యక్తి గురువారం సాలూర తాసిల్దార్ కి తన వద్ద ఉన్న వీడియోను చూపెట్టి ఈ టిప్పర్లపై చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.

# సెప్టెంబర్ 17 ను అధికారికంగా నిర్వహించాలి.

## సిపిఐ నాయకుల డిమాండ్.

ఆర్మూర్ ప్రతినిధి
సెప్టెంబర్ 12 సూర్య మేజర్ న్యూస్




రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17 ను అధికారికంగా నిర్వహించాలని సిపిఐ రాష్ట్ర కార్య వర్గ సభ్యురాలు పాశ్య పద్మ డిమాండ్ చేశారు. గురువారం ఆర్మూర్ పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట సంస్కరణ సభకు హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం సెప్టెంబర్ 17న అధికారికంగా జరుపక పోవడం విచారకరమన్నారు. దీంతో తెలంగాణ ప్రజల ముందు కెసిఆర్ చరిత్ర హీనుడిగా మిగిలి పోయారని ఆరోపించారు. సిపిఐ రాష్ట్ర నాయకులు కంజర భూమయ్య, జిల్లా కార్యదర్శి సుధాకర్ లు మాట్లాడుతూ అలనాడు నిజాం చెరలో ఉన్న పది లక్షల ఎకరాల భూమిని పంచిపెట్టిన ఘనత సిపిఐకే దక్కుతుందని అన్నారు. డివిజన్ కార్యదర్శి ఆరేపల్లి సాయిలు మాట్లాడుతూ., నాడు జరిగిన స్వాతంత్ర ఉద్యమంలో గాని తెలంగాణ సాయుధ పోరాటంలో గాని సంబంధంలేని బిజెపి నాయకులు దయ్యాల వేషాలు వేస్తున్నారని విమర్శించారు. సాయుధ పోరాటంలో కులమత వర్గం అనే బేధం లేకుండా నిజాం ను అంతమందించాలని ఆరుట్ల కమల దేవి, బద్దం ఎల్లారెడ్డి, రవి నారాయణ రెడ్డి, మొహిముద్దీన్, షేక్ బందగి లతో పాటు విరోచత పోరాటంలో 4500 మంది మరణించారని వివరించారు. ఈ కార్యక్రమంలో రాజన్న, స్వరూప రాణి, గంగన్న, రఘు, రంజిత్, నరేష్ ,మౌలానా, నవాబ్, లక్ష్మణ్, సుమన్, నరేందర్ హలీం తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ రిజర్వేషన్ లో క్రిమిలేయర్ అమలు చేయాలి : కిన్నెర సిద్దార్థ

బిక్కనూర్, సెప్టెంబర్ 12, సూర్య మెజర్ న్యూస్



ఎస్సీ రిజర్వేషన్ లో క్రిమిలేయర్ ను అమలు చేయాలని దళిత వికాస్ సమితి రాష్ట్ర అద్యక్షుడు కిన్నెర సిద్దార్థ అన్నారు. గురువారం ఆయన అదిలా బాదు నుండి అలంపూర్ వరకు చేపట్టిన పాదయాత్ర మండలంలోని అంతంపల్లి గ్రామానికి చేరుకుంది. ఈ సందర్భంగా గ్రామ నాయకులు జీడి శంకర్, కర్రోళ్ల ప్రశాంత్ లు స్వాగతం పలికారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు., బి.సిలలో 6 లక్షలు, ఓ.సి ల లో 8 లక్షల ఆదాయం ఉంటే క్రిమి లేయర్ వర్తిస్తుంది. ఎస్సీలలో ఎం.పి లు ఎమ్మెల్యేలు, ఐఎఎస్, ఐపీఎస్ పిల్లలకు క్రిమిలేయర్ వర్తించడం లేదని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక కుటుం బంలో ఒకరికే పింఛన్లు పంపిణీ చేస్తు న్నారు. ఎస్సీ ఒక కుటుంబం లో 4 ఉద్యోగలు ఉన్న క్రిమిలేయర్ వర్తిస్తలేదన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు క్రిమిలేయర్ విదానంను వెంటనే అమలు చేయలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా అద్యక్షుడు లింగం, కామారెడ్డి మండల అధ్యక్షుడు ఎనగుర్తి బాబు, మండల సభ్యులు పాల్గొన్నారు.

# అటవీ భూములు ఆక్రమణ చేయవద్దు

**- అడవీ ని నరికితే కఠిన చర్యలు.**

**- జిల్లా అటవీ శాఖ సహాయ అధికారి రామకృష్ణ**

ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 12, సూర్య మేజర్ న్యూస్



ఆర్ఓఎఫ్ఆర్ 13 డిసెంబర్ 2005 చట్టం ప్రకారం పోడు భూముల్లో కబ్జాలో ఉన్న వారికి మాత్రమే ప్రభుత్వం పట్టాల పంపిణీ చేసిందని, కొందరు అనవ సరంగా అడవిని ద్వంసం చేస్తూ ఆక్రమణ కు పాల్ప డుతున్నారని, అటవీ ఆక్రమణ, పాల్పడిన వారికి కఠిన చర్యలు తప్పవని జిల్లా అటవీ శాఖ సహాయ అధికారి రామకృష్ణ విలేకర్ల సమావేశంలో తెలిపారు. ఎల్లారెడ్డి రేంజ్ కార్యాలయంలో ఎఫ్ డి ఓ రామకృష్ణ మాట్లాడుతూ, గత రెండు రోజుల క్రితం, ఎల్లారెడ్డి ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని బొల్లారం సెక్షన్ లోని హాజీ పూర్ తాండలో జరిగిన అటవీ ఆక్రమణ పట్ల ఎఫ్ డి ఓ, రామకృష్ణ ప్రత్యేక తనిఖీ నిర్వహించి విచారణ చేపట్టారు. విచారణలో భాగంగా హాజీపూర్ తండా పరిసర ప్రాంతం లో సుమారు 5 ఎకరాల భూమి ద్వంసంమైందని ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎఫ్ డి ఓ రామకృష్ణ తెలిపారు. ప్రభుత్వం పోడు భూముల పట్టాల పంపిణీ చేస్తుందని ముందస్తు జాగ్రత్తగానే కొందరు దుండగులు అటవిని నరికి వేస్తూ ధ్వంసం చేస్తున్నారని అలాంటి చర్యలకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. రెండు రోజుల క్రితం జరిగిన హాజీపూర్ తండా పరిసర ప్రాంతంలో అటవీ 5 ఎకరాల భూమి సుమారు నష్టం జరిగినట్లు తెలియచేశారు. ఇకపై ఎవరైనా అటవీ పై కన్నేసి ఆక్రమణకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎల్లారెడ్డి రేంజ్ అధికారి ఓంకార్ సెక్షన్ ఆఫీసర్ మరియు బీట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. అటవీ భూములు ఆక్రమణ చేయవద్దు.



## సమాచార హక్కుచట్టం 2005 ఆధ్వర్యంలో విద్యార్థినిలకు ఉపన్యాస పోటీలు.

సదాశివనగర్, సెప్టెంబర్ 12, సూర్య మేజర్ న్యూస్



కామారెడ్డి పట్టణంలోని గురువారం ఉర్దూ మీడియం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమాచార హక్కుచట్ట పరిరక్షణ కమిటీ జిల్లా మహిళ విభాగం ఆధ్వర్యంలో వివిధ చట్టాలపై సెమినార్ నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ జయకుమారి అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ., ఉర్దూ మీడియం ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సర విద్యార్థినులు వివిధ చట్టాల పైన ఉపన్యాసాలు ఇచ్చారు. ప్రతిభావంతులుగా ఉపన్యాసించిన విద్యార్థినులలో ప్రథమ బహుమతి మరియు ద్వితీయ బహుమతులుగా గెలుపొందిన వారికి సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఎం.ఏ చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. కార్యక్రమంలో స.హా చట్ట పరిరక్షణ కమిటీ జిల్లా మహిళా కార్యదర్శి దొమ్మటి లలిత, పట్టణ మహిళ కార్యదర్శి ఎస్. జమున, మరియు మహిళా ప్రతినిధులు షేక్ ఇర్ఫాన, షాహినా, కళాశాల ఉర్దూ మీడియం అధ్యాపకులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కలను అదుపు చేయాలి.

### ఎంసీపీఐయు పార్టీ నిజామాబాద్ జిల్లా కమిటీ సభ్యుడు ఎండీ. మోసిన్ డిమాండ్.

బోధన్, సెప్టెంబర్ 12, సూర్య మేజర్ న్యూస్



గురువారం బోధన్ సబ్ కలెక్టర్ కి ఎంసీపీఐయు పార్టీ తరపున సోమవారం రాత్రి 10 నెలల పసిపిల్లని చిదిమేసి తిన్న వీధి కుక్కలపై చర్యలు తీసుకోవాలని మెమొరాండం ఇవ్వడం జరిగింది. అనంతరం ఏంసిపి ఐయు పార్టీ నిజామాబాద్ జిల్లా కమిటీ సభ్యుడు ఎండీ మోసిన్ మాట్లాడుతూ., వీధి కుక్కలకు బోధన్ పట్టణ పసిపిల్లలు ఆహారంగా మారిపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు రోజురోజుకు తీవ్రస్థాయిలో పెరిగిపోతున్నాయి. బోధన్ పట్టణ మున్సిపల్ కమిషనర్ మరియు ఉన్నతాధికారులు బోధన్ ఎమ్మెల్యే వీధి కుక్కల దాడులకు అరికట్టడంలో పూర్తిగా విఫలం అయారని అన్నారు. బోధన్ పురపాలక సంఘం అధికారులు నిద్రమత్తుల నుండి లేచి వీధి కుక్కల పై చర్యలు తీసుకోవాలని, సోమవారం జరిగిన వీధి కుక్కల దాడిలో పసిపాప బలి అయిన సంఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలంగా మారిందన్నారు. ఇప్పటికైనా అదికారులు అప్రమత్తంగా ఉండాలని, పసిపిల్లల మరియు ప్రజల ప్రాణాలు కాపాడాలని అన్నారు. లేని పక్షంలో బోధన్ పట్టణ ప్రజలతో కలిసి వందల సంఖ్యలో బోధన్ పురపాలక సంఘం ముట్టడి చేసి కమిషనర్ యొక్క వీధిలోకి తాళం వేసి నిరసన తెలుపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ పార్టీ జిల్లా నాయకురాలు తోట సంగీత, శోభ, ఉష, రాణి, సంతోష్, మహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సి వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో

### హర్షం వ్యక్తం చేసిన దండోరా సంఘం కమిటీ.

బాన్సువాడ, సెప్టెంబర్ 12, సూర్య మేజర్ న్యూస్



దండోరా సంఘం కమిటీ అధ్యక్షులు మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు గత ఆగస్టు 01/08/2024 న ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో బోర్లం మాదిగ సోదరులు, వివిధ గ్రామాల నుండి మాదిగ సోదరులు విచ్చేసి క్షీరాభిషేకం విజయోత్సవ ర్యాలీ సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ తీర్పుకు సంతోషం వ్యక్తం చేస్తూ దండోరా సంఘం ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మందకృష్ణ మాదిగకి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దండోర డివిజన్ అధ్యక్షులు దుర్కి బాలరాజ్, దండో సాయిలు, అంబేద్కర్ సంఘ అధ్యక్షులు నల్లోల్ల సాయిలు, రెడ్ క్రాస్ అధ్యక్షులు కమాటల శ్రీనివాస్ రెడ్డి, రెడ్డి సంఘం అధ్యక్షులు పట్లోళ్ల పర్వ రెడ్డి, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కాదిరెడ్డి రమేష్, మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు పి. దేవేందర్ రెడ్డి, సతీష్ గౌడ్, జలీల్, మన్నే విట్టల్, మంద దత్తు, డాక్టర్ రాములు, మంగలి బసవయ్య, పుట్టి శేఖర్, దా పవన్, బడే భూమయ్య, దుబాయ్ సాయిలు, వడ్ల సాయిరాం, హన్మజీపేట్ శ్రీనివాస్, పోచారం, సాయిలు, కే సాయిలు సంగయ్య పాల్గొన్నారు.



## విద్యుత్ షాక్ తో మేక మృతి..

ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 12, సూర్య మేజర్ న్యూస్



ఎల్లారెడ్డి మండలంలోని అడవి లింగాల గ్రామంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మేక మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం., గొల్ల అంజయ్య రోజు వారి లాగే సుమారు 20 మేక లను మేపడానికి అడవికి తీసుకెళ్లాడు. గ్రామ శివారులో కరెంటు వైర్లు కిందకి వాలి ఉండడంతో మెక విద్యుత్ షాక్ తో మృతి చెందింది. సుమారు 15000 వరకు తనకు నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు.

## గణనాథుడికి ప్రత్యేక పూజలు..

రాజంపేట సెప్టెంబర్ 12 సూర్య మేజర్ న్యూస్



నిజామాబాద్ జిల్లాలోని శివపుత్ర గణేష్ మండలి ఆధ్వర్యంలో 16వ వార్షికోత్సవ సందర్భంగా వినాయక విగ్రహాలని ఊరేగింపుగా తెచ్చుకొని మండపాలలో ప్రతిష్టించారు. అత్యంత ఉత్సాహంతో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా డప్పు చప్పుళ్లతో, భాజా భజన్తీ లతో ఆనందోత్సాహాలతో నృత్యాలు చేస్తూ ట్రాక్టర్ల పై పెట్టుకొని ఊరేగింపుగా మండపాల వద్దకు తీసుకెళ్లి ప్రతిష్టిం చుకున్నారు. అదనంతరం పురోహితులు పూజలు చేశారు. రోజువారి పూజాదికాల్ని మండపాల వద్ద నిర్వహి స్తారు.. మండపాల వద్ద గణేష్ మండపాల నిర్వాహకులు సూచన చేస్తూ.. నిర్వాహకులు గత వారం రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కుడుస్తున్న వర్షానికి తగు జాగ్రత్తలు తీసుకుంటూ విద్యుత్ దీపాలు, హెరీమ్ థియేటర్లు కలెక్షన్లు ఇవ్వాలని అన్నారు.

## రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు జిహెచ్ఎస్

### ఏఆర్పి క్యాంప్ విద్యార్థిని ఎంపిక.

ఎడపల్లి, సెప్టెంబర్ 12, సూర్య మేజర్ న్యూస్




ఈనెల 9/9/24 నాడు నిర్వహించిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అండర్ 14 ఇయర్స్ ఖోఖో క్రీడలు జడ్.పి.హెచ్.ఎస్ పాల్వంచ కామారెడ్డి లో జరిగిన, జిల్లా స్థాయి క్రీడల్లో ఎడపల్లి మండలము లోని ఏఆర్పి క్యాంప్ జిహెచ్ఎస్ పాఠశాలకు చెందిన బి. అమూల్య 9వ తరగతి విద్యార్థిని ఉత్తమ ప్రతిభ కనబరిచింది. ఈ నెల 13 నుండి 15 వరకు మౌలాలి హౌసింగ్ బోర్డ్, మల్లాపూర్ హైదరాబాద్ జిల్లాలో జరిగే 34వ సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనందుకు ప్రధానోపాధ్యాయులు రమేష్, పి ఈ టి సౌజన్య, ఉపాధ్యాయ బృందం,గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## పీఆర్టీయు మండల అధ్యక్షుడిగా నగేష్ రెడ్డీ

మాక్లూర్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 12



మాక్లూర్ మండల పిఆర్టీయు అధ్యక్షుడిగా నగేష్ రెడ్డి బుధవారం ఎన్నికయ్యారు. పోటా పోటీగా సాగిన ఎన్నికల్లో మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నారాయణపై 43 ఓట్ల మెజార్టీతో నగేష్ రెడ్డి గెలుపొందారు. అలాగే ప్రధాన కార్యదర్శి సురేశ్ బాబు, అసోసియేట్ అధ్యక్షుడు ఇలియాస్,ఉపాధ్యక్షుడు రత్నాకర్‌రావు, కార్యదర్శి నరసింహారెడ్డి, మహిళ అధ్యక్షురాలు కరుణ, మహిళ కార్యదర్శి జ్యోతిలు నియమితులయ్యారు. ఉపాధ్యాయులు నగేష్ రెడ్డిని అభినందించారు.

## పోషక ఆహార పదార్థాలపై అవగాహన

రెంజల్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 12



అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో పోషకాహార వారోత్సవాలను నిర్వహించినట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీల రాణి తెలిపారు. రెంజల్ మండలంలోని దండిగుట్ట లో బుధవారం అంగన్వాడి కేంద్రాలలోని పిల్లలు తల్లిదండ్రులు, పిల్లలకు పుట్టిన రోజు కార్యక్రమాలు మరియు ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన చేయడం జరిగిందని, పౌష్టికాహారం గురించి గవర్నమెంట్ డెలివరీల గురించి మరియు కేవలం ముర్రు పాలు గురించి మరియు తల్లిపాల విశిష్టతను తెలిపారు అన్నారు. గర్భిణీలకు శ్రీమంతాలను చేపట్టారు. గర్భవతులు బాలింతలు తప్పనిసరిగా ఆకుకూరలు, పండ్లు, పల్లి పట్టీలు వంటి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, ఏఎల్ఎంఎస్ సి కమిటీ సభ్యులు, ఐకెపి సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించాలి.

బిక్కనూర్, సెప్టెంబర్ 12, సూర్య మేజర్ న్యూస్



వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని మండల అధికారులు సూచించారు. గురువారం వినాయకులను నిమజ్జనం చేసే శాకరికుంట ప్రదేశాన్ని ఎమ్మార్వో శివ ప్రసాద్, సీఐ సంపత్ కుమార్ లు పరిశీలించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు శాకరికుంటకు వెళ్లే రహదారి దెబ్బతిన్నందున నిమజ్జనానికి వచ్చే వాహనాలకు ఇబ్బంది కలవకుండా తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టాలని, నిమజ్జన ప్రాంతంలో లైటింగ్ సదుపాయాన్ని కల్పించాలని, నిమర్జన ప్రాంతంలో గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని, సిబ్బందికి సూచించారు. నిమజ్జనానికి చెరువు ప్రాంతానికి పిల్లలను పంపకూడదని తల్లిదండ్రులకు సూచించారు. వినాయక నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సాయికుమార్, గ్రామపంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఎంపీడీఓ

కమ్మర్పల్లి, మేజర్ సూర్య న్యూస్, సెప్టెంబర్ 12

బాల్కొండ నియోజకవర్గం కమ్మర్పల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని స్థానిక ఎంపీడీఓ రాజా శ్రీనివాస్ సందర్శించి అక్కడ డెంగ్యూ జ్వరల ఇతర రోగాల గురించి వైద్యాధికారిణి అడిగి తెలుసుకోవడం జరిగింది. అలాగే పరిసర చుట్టూ అపరిశుభ్రత ఉన్న స్థలంలో ఆరు బయట దోమలు నివారించకుండా ఆయిల్ బాల్స్ వెంటనే వేపించడం జరిగింది. రోగాన్ని నయం చేసుకునే ఆరోగ్య కేంద్రంలోనే అపరిశుభ్రత ఉంటే వచ్చే రోగులకు కానీ ఇతరులకు ఇబ్బంది ఉంటది కావున పరిసర చుట్టూ కూడా శుభ్రంగా ఉంచాలని స్థానికులు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీ డీఓ రాజశ్రీనివాస్, వైద్యాధికారి స్వామి సిబ్బంది పాల్గొనడం జరిగింది.



## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..

భీమ్‌గల్, సెప్టెంబర్ 12 ,సూర్య మేజర్ న్యూస్



భీమ్‌గల్ మండలం కారేపల్లి, రహత్ నగర్, సికింద్రాపూర్ గ్రామాలకు చెందిన ఐదుగురికి సీఎం ఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఆయా గ్రామాలకు వెళ్లిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొదిరే స్వామి నేరుగా లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., కార్పొరేట్ వైద్యం పొందలేని నిరుపేదలను ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం ఆర్ఎఫ్ ద్వారా సహకారం అందజేయడం జరుగుతుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల సంక్షేమానికి కృషి చేస్తుందని తెలిపారు. ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బాధవత్ గోపాల్ నాయక్ మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా సీఎంఆర్ఎఫ్ అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా సహకారం పొందిన వారి తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బాల్కొండ నియోజకవర్గం నాయకులు ముత్యాల సునిల్ కుమార్, ఈరవత్రి అనిల్, మానాల మోహన్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు అనంత్ రావు, కుంట రమేష్, కొరాడి రాజు, జేజే నర్సయ్య, ముచ్కూర్ సొసైటీ చైర్మన్, వైస్ చైర్మన్ బంగ్లా దేవేందర్, గంగారెడ్డి, శేవాలాల్, మోహన్, సంతోష్, రమేష్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుంది: మాజీ ఎమ్మెల్యే



బిక్కనూర్, సెప్టెంబర్12 సూర్య మేజర్ న్యూస్ : బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని,, మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ చెప్పారు. మండలంలోని తిప్పాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఏనుగు భాస్కర్ రెడ్డి, నాగర్తి హంసవ్వ ఇటీవల వివిధ కారణాలవల్ల మృతి చెందిన విషయం తెలుసుకొని గురువారం మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం తక్షణ సహాయం కింద పదివేల రూపాయల చొప్పున ఇరువురి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తల మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామ సీనియర్ కార్యకర్త చేపూరి రమేష్ గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని ఆయనకు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రామేశ్వర్ పల్లి సింగిల్ విండో సొసైటీ చైర్మన్ నాగర్తి భూమి రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు అనంత్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు తక్కల్ల మధు, పైథారి స్వామి, ప్రమోద్, నరసింహులు, రమేష్ రెడ్డి, రవి, రామస్వామి, శ్రీనివాస్, సిద్ధి రామేశ్వర ఆలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ అందే మహేందర్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు దాయారి సాయి రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు బోండ్ల రామచంద్రం, తిప్పాపూర్ సొసైటీ మాజీ చైర్మన్ నర్సారెడ్డి, నాయకులు సరస్వతి ప్రభాకర్, పార్టీ యూత్ నాయకులు పాల్గొన్నారు.

## మహిళా శక్తి కార్యక్రమాల్లో ప్రగతి సాధించాలి.

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్





కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 12

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టినటు వంటి మహిళా శక్తి కార్యక్రమాల్లో కామారెడ్డి జిల్లా ముందుండాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకాంక్షించారు. గురువారం రోజున జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లా లోని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, సెర్ప్ డిపిఎం, ఏపీఎం, సీసీల తో సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహిళా శక్తి కార్యక్రమాల్లో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు తగిన ఉపాధి మార్గాల కోసం ఎంపిక చేసి బ్యాంక్ లింకేజి, స్త్రీనిధి తదితర ఆర్థిక సంస్థల ద్వారా మహిళలకు రుణ అవకాశం కల్పించి ఆర్థికాభివృద్ధి పెంపొందించుటకు బలోపేతం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మండలాల వారిగా రివ్యూ చేసి ప్రగతి సాధించడంలో వెనకంజలో ఉన్న మండలాలు త్వరలోనే ప్రగతి సాధించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం లను మండల అభివృద్ధి అధికారులు వారి వారి మండలాల్లో సమీక్షించి వంద శాతం ప్రగతి సాధించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. బ్యాంక్ లింకేజి క్రింద తీసుకున్న రుణాలను వంద శాతం రికవరీ చేయాలని సీసీ లను ఆదేశించారు. ప్రగతి సాధించని ఉద్యోగులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గ్రామీణాభి వృద్ధి అధికారి సురేందర్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ బి.రవికాంత్ , ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్, శ్రీనిది జిల్లా మేనేజర్ కిషోర్, పలు శాఖల అధికారులు, డి.పి.ఏం., ఏపిడి లు, ఏ. పి. ఎం. లు, సి.సి. లు తదితరులు పాల్గొన్నారు.